తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
10, మే, 2026

# గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు యూనియన్ బ్యాంక్ వరం

- ఉచిత శిక్షణలతో స్వయం ఉపాధికి బాటలు
- శిక్షణ అనంతరం ముద్రా రుణాలకు సైతం సహాయం
- వనపర్తి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ వెల్లడి



**వనపర్తి, బ్యూరో మే 9 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ముందుకొచ్చింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా వివిధ వృత్తి ఆధారిత ఉచిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేస్తోంది. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం పదో తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు ఈ శిక్షణలకు దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. శిక్షణ కాలమంతా అభ్యర్థులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు.

శిక్షణ పూర్తయిన అనంతరం ఆయా రంగాల్లో స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన సలహాలు, మార్గదర్శకంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ముద్రా పథకం ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మగ్గం వర్క్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనిల్‌కుమార్ సూచించారు.తక్కువ వ్యవధిలోనే శిక్షణ పూర్తి చేసి ఆదాయం పొందే అవకాశాలు ఈ కోర్సుల ద్వారా లభిస్తాయని తెలిపారు.మహిళలు, పురుషులు తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు.

**సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో :** టైలరింగ్ (30 రోజులు), మగ్గం వర్క్ (30 రోజులు),సీసీ కెమెరా టెక్నీషియన్ (13 రోజులు), ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ (31 రోజులు), ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ (14 రోజులు), కొవ్వొత్తులు, అగరబత్తుల తయారీ (13 రోజులు), హౌస్ వైరింగ్ (31 రోజులు), ఎల్ఎంవీ కారు డ్రైవింగ్ (31 రోజులు), జనరల్ ఈడీపీ (6 రోజులు), ఎలక్ట్రిక్ మోటార్ రివైండింగ్ సర్వీసెస్ (31 రోజులు), సెల్‌ఫోన్ రిపేర్ అండ్ సర్వీసింగ్ (31 రోజులు), బ్యూటీ పార్లర్ (35 రోజులు), రిఫ్రిజిరేటర్ & ఎయిర్ కండిషనింగ్ వర్క్ (30 రోజులు), టూ వీలర్ మెకానిక్ (30 రోజులు), తేనెటీగల పెంపకం మరియు తేనె తయారీ (20 రోజులు), పుట్టగొడుగుల పెంపకం (10 రోజులు) వంటి అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ యువతీ, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.

ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు కింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. 8522088978,9885940945,7981684174

# గత 30 సంవత్సరాలుగా ఫైర్ స్టేషన్ లేదు

- అగ్ని ప్రమాదాలపై రామచంద్రారెడ్డి ఆందోళన




**అయిజ మే 09 (జనంసాక్షి) :** ఏటా రైతులు గడ్డి వాములు, ఎన్నో అగ్నికి ఆహుతి ఐన అయిజలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయక పోవడం చాలా దారుణం. కేవలం శనివారం రోజు మాత్రమే అయిజ మునిసిపల్ మండలంలో 4 అగ్ని ప్రమాదాలు జరిగినవి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి అయిజ మున్సిపాలిటీలో 10 వార్డు దుర్గనగర్‌లో దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న చొప్పదొడ్డలో ఉన్న గడ్డివాములు ప్రమాదం శాతు అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు పది గడ్డివాములు దగ్ధమయ్యాయి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి అయిజ లో ఫైర్ స్టేషన్ కావాలి. అని ఎన్ని సార్లు మొరపెట్టుకున్న గతం లో కాని ఇప్పుడు కాని రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీలు కనీసం పట్టించుకోవడం లేదు. కేవలం ఈరోజు మాత్రం అయిజ మండలం మున్సిపల్ లో 4 అగ్ని ప్రమాదాలు జరిగినవి మొన్న కు మొన్న అయిజ లో డ్రిప్ ఫ్యాక్టరీ ప్రమాదంకు గురిఐ 4 కోట్లు రూపాయల విలువైన ఆస్తి అగ్నికి ఆహుతి ఐనది. ప్రభుత్వం వెంటనే అయిజ కు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయండి లేని పక్షంలో పెద్ద యత్తున పోరాటం చేసి సాధించుకుంటాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, గోపాలకృష్ణ,లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్ పాలుగొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు మా సమస్యకు పరిష్కారం లేదా? ప్రశ్నిస్తున్న కాలనీవాసులు

- ఒకవైపు కొల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని మండలాలను అభివృద్ధి చేస్తున్న స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు
- పెళ్లి ఎదుర్కోల్ల కూడలిలో దుర్వాసన భరించలేక ఇబ్బంది పడ్డ పెళ్లివారు





**పీపనగండ్ల, మే 10 (జనంసాక్షి) :** పీపనగండ్ల మండల కేంద్రంలోని దళితవాడలోని అంబేద్కర్ యువజన సంఘం భవనం,కమ్యూనిటీ హాల్ ముందు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో గత ఆరు ఏడు నెలలుగా చుట్టుపక్కల స్థానికులు ఇంటి అవసరాల కోసం వాడిన నీరు, ప్రకృతి పరంగా కురిసిన వాన నీళ్లు చేరి చెరువుల తలపిస్తూ భయంకరమైన దుర్వాసన వస్తున్న అధికారులు, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం విశేషం. ఈ సమస్య పైన గత కొన్ని రోజులుగా జనం సాక్షి దినపత్రికలో పలు కథనాలుగా ప్రచురితమైన అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి వెళ్లిన ఇప్పటివరకు సమస్య పరిష్కారం చేయకపోవడం పైన ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ముహూర్తాలు మంచిగా ఉండడంతో దళిత వాడలో పెళ్లి కార్యక్రమాలు నిర్వహించుకున్న పెళ్లి ఎదుర్కోళ్ళు ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర నిర్వహించుకోవడం ఆనవాయితీ. పెళ్లి ముహూర్తాలు ఉండడంతో ఇక్కడ ఆనవాయితీగా ఎదుర్కోలు నిర్వహిస్తూ వివిధ గ్రామాల ప్రజలు రావడం అక్కడ సమీపంలో ఉన్న దుర్వాసన పీల్చలేక, సాంప్రదాయాలను ఆచారాలను వదులుకోలేక అదే ప్రాంతంలో కార్యక్రమాలను నిర్వహించుకుంటూ దుర్వాసన భరించలేక ఈ గ్రామంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఉన్నారా? చర్చించుకోవడం విశేషం. ప్రతి సంవత్సరం మహనీయుల మాసం ఏప్రిల్ నెలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ భవన సమీపంలో నిర్వహించేవారు కానీ. గతానికి విరుద్ధంగా గత ఏప్రిల్ మాసంలో మహనీయుల మాసంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి అక్కడ చేరిన మురుగునీరు దుర్వాసన అడ్డు రావడంతో, భరించలేక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మహనీయుల జయంతి కార్యక్రమం ఆ ప్రాంతంలో నిర్వహించలేకపోయారు.అధికారులు, ఓట్లేసి గెలిపించుకున్న ప్రజాప్రతినిధులు కాలనీవాసులతో సమన్వయం చేయలేక డ్రైనేజీ కాలువల నిర్మించలేక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఫెయిల్యూర్ అయినట్లు స్థానికులు అనుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఆ కాలనీ అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, డ్రైనేజీ కాలువలను నిర్మించి మురుగునీరును బయటికి పంపించడంలో అధికారులు చట్టాలను ఎందుకు ఉపయోగించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలు అభివృద్ధి పథంలో పరిగెత్తాలని ప్రయత్నిస్తుంటే, మండల కేంద్రంలోని దళితవాడ మాత్రం అభివృద్ధికి దళిత అందనంత దూరంలో ఉంది.కాలనీ అభివృద్ధి చేయడంలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అనుకుంటున్నారు. కాలనీ సమస్య పరిష్కారం చేయమని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, దుర్వాసనతో ప్రతిరోజు బాధపడుతున్న సమీప ప్రాంత బాధితులు జిల్లా స్థాయి అధికారులకు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు సమర్పించిన ప్రజా ప్రతినిధులకు విన్నవించిన నేటికీ సమస్య పరిష్కారం అలానే ఉంది ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు మా సమస్యను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మా వాడలో ఉన్న సమస్య గురించి అధికారులు ప్రజా ప్రతినిధులు మంత్రికి వివరిస్తే మంత్రి ఈ సమస్యను పరిష్కరిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. కానీ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లకుండా అలసత్వం వహిస్తున్నారని ఆసన్న వ్యక్తం చేశారు. కాలనీ బాధిత వ్యక్తులు త్వరలో మేము మంత్రి దగ్గరికి వెళ్లి మా సమస్యను విన్నవించుకుంటున్నామని అన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకున్న మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మాగనూర్ (జనంసాక్షి):** అక్రమ ఇసుకను అడ్డుకున్న మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు మండల కేంద్రంలోని పెద్ద వాగు నుండి రాఘవ కన్స్ట్రక్షన్ సంబంధించిన కంపెనీ వారు మాగనూరు పెద్ద వాగు నుండి అక్రమ ఇసుకను తీసుకెళ్లడాన్ని మక్తల్ మాజీ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి అడ్డుకోవడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించడంపై ఆయన మండిపడ్డారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక పర్మిషన్లు అడిగితే ఇక్కడ ఉన్నటువంటి మండల తాసిల్దార్ గాని మరియు ఎవరు కూడా వారికి పర్మిషన్ ఇవ్వకుండగా ఇబ్బందుల గురి చేస్తూ వారి యొక్క ఇంటి నిర్మాణాన్ని పరోక్షంగా అడ్డుకుంటున్నారు. కానీ ఇలాంటి పరిమితులు లేకుండా విచ్చలవిడిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించినటువంటి రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీవారు ఇష్టానుసారంగా ఇస్కాను తరలించడం పైన ఇక్కడ ఉన్నటువంటి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా వారికి సహకరిస్తున్నారు. దీనిపైన ప్రస్తుత మక్తల్ శాసనసభ్యులు మంత్రి వాకిటి శ్రీహరి వారికి సహకరిస్తూ నిమ్మకు నిరుత్తనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపైన మాజీ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అరాచకాన్ని చూస్తూ ఊరుకోనని ఎంతటి చర్య కైనా పాల్గొంటారని హెచ్చరించారు. ఇలా అక్రమ వనరులను తరలించకపోయే వారికి సహకరించినటువంటి అధికారులను మరియు మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక ను తీస్తున్నటువంటి హిటాచి ఆయన పోలీస్ స్టేషన్ కు తీసుకుపోవడం జరిగింది.

## మున్సిపాలిటీ సెంటర్ లైట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అలంపూర్, మే 9 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని, అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా సెంటర్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సెంటర్ లైట్స్‌ను ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించడం జరిగినది. అలంపూర్ అభివృద్ధిలో భాగంగా అందరం కలిసి మన అలంపూర్ అభివృద్ధి చేసుకుందామని కౌన్సిలర్లకు తెలియజేయడం జరిగినది. అలంపూర్ అభివృద్ధికి నేను ఎల్లవేళలా మీతో ఉంటానని కౌన్సిలర్లకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మరియు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందిర స్థాపనకు ఆహ్వానం



**అలంపూర్, మే 9 (జనంసాక్షి):** నూతన మందిర ప్రతిష్ఠకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని & అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుని ఆహ్వానించిన క్రీస్తు సంఘం సంతోష్ నగర్ కాలనీ అలంపూర్ టౌన్ ఈ నెల 13,14,15వ తారీకున అలంపూర్ టౌన్‌లోని సంతోష్‌నగర్ కాలనీనందు ప్రార్థన మందిర నూతన మందిర ప్రతిష్ఠ కార్యక్రమానికి సవినయపూర్వకంగా రావాలని ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ పెద్దలు సంఘ పెద్దలు ,పాల్గొనడం జరిగినది.

## కల్వకుర్తి గైనకాలజిస్ట్ డాక్టర్ విజయ్ కుమార్ మృతి తీరనిలోటు



**కల్వకుర్తిరూరల్,మే 9,(జనంసాక్షి) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సిబిఎం కళాశాల సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు విజయ్ కుమార్ దుర్మరణం పాలయ్యాడు. విషయం తెలుసుకున్న వైద్యుడు విజయ్ కుమార్ స్నేహితులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకొని శోకసంద్రంలో మునిగారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను ఆయన స్నేహితులు పరామర్శించారు.అనంతరం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాగర్ కర్నూల్ చౌరస్తా వరకు డాక్టర్ విజయ్ కుమార్ మృతదేహాన్ని శవయాత్ర నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు.డాక్టర్ విజయ్ కుమార్ ను రోడ్డు ప్రమాదం రూపంలో కోల్పోవడం బాధాకరమని ఆయన స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.కల్వకుర్తి ప్రాంతంలో వైద్య వృత్తిపరంగా డాక్టర్ విజయ్ కుమార్ ఎంతోమంది నిరుపేద ప్రజలకు వైద్య సేవలు చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మొక్కజొన్న రైతుల ధర్నా



**అయిజ మే 9 (జనంసాక్షి) :** మండలంలోని రైతుల ఆవేదన రోడ్డు పై ఆందోళన. మొక్కజొన్న బస్తాలు గోదాంలకు తరలించాలని అయిజ పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ లో మొక్కజొన్న రైతుల ధర్నా .20 రోజుల క్రితం కాంటా పట్టి నిలువ చేసిన బస్తాలను మార్క్ ఫెడ్ అధికారులు తరలించకుండా కాలయాపన చేస్తుండటంతో విసుగు చెందిన రైతులు రోడ్డెక్కారు. వ్యవసాయ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రైతులు తెలియజేశారు.

## కేశవరంలో అగ్ని ప్రమాదం



**అయిజ మే 09 (జనంసాక్షి) :** అయిజ మండలం కేశవరం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అంగన్‌వాడీ టీచర్ రాధిక ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. కేశవరం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ రాధిక ప్రతిరోజులాగే ఉదయం ఇంటికి రేకుల గుడిసె తాళం వేసి విధులకు వెళ్లారు. అంగన్‌వాడీ సెంటర్‌లో డ్యూటీలో ఉండగా, ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయి. మంటలు రావడం గమనించిన స్థానికులు వెంటనే మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ఇంట్లోని టీవీ, ఫ్రిజ్, బీరువా, బట్టలు, పత్రాలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా.

## ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులుకాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తిరూరల్,మే 9,(జనంసాక్షి) :** స్థానిక ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. జిల్లెల్లలో కొత్తగా నిర్మించిన భారీ హనుమాన్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులుకాయితి ఆశాదీప్ రెడ్డిపాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సుమారు 36 అడుగుల ఎత్తుతో,ఏకశిల తరహాలో నల్లరాతితో ఈ విగ్రహాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.ఈ విగ్రహ ప్రతిష్ఠతో జిల్లెల్ల ప్రాంతం ఒక కొత్త ఆధ్యాత్మిక మైలురాయిని సొంతం చేసుకుందని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాయితి సాయి రెడ్డి,స్థానిక నేతలు,ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రభుత్వమే హమాలి ఖర్చులు భరించాలి

- రైతుల ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి
- మే 11న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ రాజ్



**మక్తల్, మే 09 (జనంసాక్షి) :** మక్తల్ మండల పరిధిలో దాసర్ దొడ్డి కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం బృందం సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు తీవ్రంగా అలసత్వం జరుగుతుందని, బస్తా కు అదనంగా కిలో ధాన్యాన్ని తీసుకుంటున్నారని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. అధికారులతో సాంప్రదించి అవకతవకలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు వాతావరణం దృష్ట్యా ధాన్యాన్ని కొనుగోలు చేసి అందుబాటులో ఉంచి ధాన్యాన్ని తరలించాల్సిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు సి ఆర్ గోవింద్ రాజ్, పి రాము, ఏం మంజప్పా, వెంకటేష్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ అభయ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ




**పెబ్బేరు మే 9 (జనంసాక్షి) :** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో కన్నుల పండుగగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ, విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. శనివారం చివరి రోజు వేలాది మంది భక్తజనం మధ్య అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ, గణపతి, సీతారాములు, నవగ్రహాలు, శివుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. భారీ ధ్వజస్తంభ ప్రతిష్ఠ వైభవంగా సాగింది. పూజారులు పండితులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను విగ్రహాల ప్రతిష్ఠలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల తో కోలాహలంగా సాగింది. గ్రామంలో ఐదు బొడ్రాళ్లను ప్రతిష్ఠించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వేలాదిమంది పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో సుంకిరెడ్డి

- దేవాలయ ధ్వజస్థంభం ప్రతిష్టాపనకు రూ.1,50,000/-లు విరాళం

**కల్వకుర్తిరూరల్, మే 9, (జనంసాక్షి) :** కల్వకుర్తి మండలం, వేపూర్ గ్రామంలోశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్-సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని,స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు, సమాజంలో ఐక్యత, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి మనందరి బాధ్యత,ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీ మేరకుదేవాలయ ధ్వజస్థంభం ప్రతిష్టాపన కోసం రూ.1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు) చెక్కును గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు,అనంతరం..గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఇచ్చిన హామీని నిలబెట్టుకునిఆలయ





అభివృద్ధికి సహకారం అందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,స్వామి ఆశీస్సులతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,వారికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ రాములు,ఆలయ కమిటీ సభ్యులు పెద్ద బాలయ్య,గానుగట్ల సత్యం,వెంకటయ్య,చిన్న బాలయ్య, పెద్ద లక్ష్మయ్య,కురుమయ్య,చిన్న వెంకటయ్య,గద్ద సాయిలు,చిన్న లక్ష్మయ్య లతో పాటు గ్రామస్తులు,భక్తులుపాల్గొన్నారు.

# వేలంలో కొన్న ధాన్యం బకాయిలను చెల్లించండి




**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో మే 9 (జనంసాక్షి) :** 2022-23 రబీ వేలం ధాన్యానికి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసి, ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.

శనివారం జిల్లా కలెక్టర్ 2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన వేలం ధాన్యం అంశంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన 90 రోజుల గడువులోపు పెండింగ్ చెల్లింపులను పూర్తిచేయాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2022 -23 రబీ వేలం ధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్ చెల్లింపులు పూర్తిచేసిన మిల్లర్లను డిఫాల్టర్ జాబితా నుంచి తొలగించి, వారికి తిరిగి ప్రభుత్వ ధాన్యం కేటాయింపులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం ఆంజనేయులు, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభను జయప్రదం చేద్దాం

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్**

**నారాయణపేట మే 9 (జనంసాక్షి):** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే లక్ష్యంగా రేపు భాగ్యనగర్ లో జరగబోయే ప్రధాని బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది విచ్చే స్తున్న సందర్భంగా నారాయణపేట నుండి భారీగా తరలి తరలి వచ్చి జయప్రదం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో అస్సాం బెంగాల్, పుదుచ్చేరిలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అదే ఊపును తెలంగాణలో కొనసాగించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లులను అడ్డుకున్న కాంగ్రెస్ కుటిల రాజకీయాన్ని తెలంగాణ ప్రజల ముందు ఎండగట్టడానికి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సభకు విచ్చేస్తున్నారని తెలిపారు. ఇందుకుగాను నారాయణపేట పట్టణం నుండి రవాణా వ్యవస్థ కై ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



ప్రజలు, మహిళలు, యువకులు, రైతులు, భారతీయ జనతాపార్టీ పట్టణ ముఖ్య నాయకులు, పట్టణ కమిటీ, కౌన్సిలర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పార్టీ బిఎల్ఏలు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ కార్యకర్తలు అందరూ ఖచ్చిత మైన సమయానికి తమ తమకు కేటాయించిన బస్సులలో ఉదయం 10:00గంటలకు ఖచ్చితమైన సమయానికి విధిగా బయలుదే రగలరనికోరారు.

## పండుగలు

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు

**- ఘనంగా శ్రీ వీర నాగమ్మ దేవత పండుగ**
**- పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



**ఊర్కొండ, మే 09,(జనంసాక్షి) ;** పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు అని దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న వీర నాగమ్మ పండుగ వేడుకల్లో శనివారం రోజు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. పండుగ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఇలాంటి పండుగలు సమాజ ఐక్యతకు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు పాకిన గంజాయి... తోలు తీసిన పోలీసులు

**- 24 గ్రాముల గంజాయి పట్టివేత**



**రాజాపూర్, మే9(జనంసాక్షి) :** రాజాపూర్ గ్రామంలో నివాసం ఉండే బుచ్చన్ ఠాకూర్ అనే వ్యక్తి నందు అనే వ్యక్తి ద్వారా అప్పుడప్పుడు బీహార్ నుంచి గంజాయి తెప్పించి రాజాపూర్ లో అస్సాం కు చెందిన లఖన్ ఫేక్ మరియు రాజాపూర్ కు చెందిన ముస్తఫా అనే వ్యక్తులకు విక్రయించేవాడు ఎప్పటిలాగే ఈరోజు కూడా సాయంత్రం నాలుగున్నర గంటలకు గంజాయి అమ్ముతుండగా పోలీసు వారు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత



**మక్తల్, మే 09 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మాగనూర్ మండలం వాడ్వాట్ గ్రామ సర్పంచ్ రవీందర్ 20వేల రూపాయల స్పోర్ట్స్ డ్రెస్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మా గ్రామ యువకుడు జగదీశ్ మక్తల్ పట్టణంలో స్థిరపడి ఎంతోమంది క్రీడాకారులకు ఉచితంగా అథ్లెటిక్స్ విభాగంలో శిక్షణ ఇవ్వడం మాకు మా గ్రామానికి ఎంతో గర్వకారణం. ఇక ముందు కూడా జగదీశ్‌కు మా తరపున అన్ని విధాలుగా సహాయా సహకారాలు ఉంటాయని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వడ్వాట్ సర్పంచ్ రవీందర్, అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ, క్రికెటర్ లక్ష్మి నారాయణ, రేడియట్ ప్రిన్సిపాల్ బాలరాజ్, లక్ష్య స్కూల్ అరుణ్, శుశిమాందీర్ సురేష్, రమేష్ సార్, వాడ్వాట్ సెక్రటరీ రవికుమార్, నాగరాజు, తిరుమలేష్, కోచ్ జగదీష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి నామస్మరణతో మార్మోగిన దేవాలయం



**మల్దకల్ మే 9(జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులతో నిండిపోయి శ్రీ తిమ్మప్ప స్వామి నామస్మరణతో మార్మోగిపోయింది. అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారికి దాసంగాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు. గద్వాల కోర్టు ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని సైదా నాయక్ అన్నదానం ఏర్పాటు చేయగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, అర్చకులు మధుసూదనాచారి, రవిచారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతకు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతారాంరెడ్డి, చంద్రశేఖరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**కౌడిపల్లి మే 09,(జనంసాక్షి) :** ఎండలో ఉపాధి హామీ పథకంలో పని పనిచేస్తున్న గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని గ్రామస్తులు ఎండ నుండి బాగుండాలని కోరుతూ శనివారం రోజున కౌడిపల్లి మండల పరిధిలోని నాగ్సన్ పల్లి పల్లా చెరువు వద్ద ఎండలోఉపాధి హామీ పనులు చేస్తున్న గ్రామస్తులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన గ్రామస్తులు పాము నరహరి, వద్ది రాములు, అల్మాయిపేట శ్రీనివాస్, మల్లేష్, పాము బిక్షపతి, వద్ది గణేష్ తదితరుల ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఎండలో మమ్మల్ని గుర్తించి మా ఆరోగ్య క్షేమాలకు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం చాలా సంతోషకరమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



# బిజ్వార్ లో ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన



**మక్తల్, మే 09 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన శ్రీ వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రతిష్టాంగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వాహకులు విద్వాన్.కె. రాఘవేంద్ర చర్య ధర్మ ప్రచార కార్యదర్శి ఉడిపి పేజావర మఠం, ఆలయ పూజారి నరసింహ చారి జోషి ఆధ్వర్యంలో ఉదయం ప్రతిష్టాంగ ప్రాణ ప్రతిష్ట హోమము, తత్రు హోమం, ప్రాణ సూక్త పారాయణం చేసి ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన,బలి ప్రదానం, మహా పూర్ణాహుతి మహా మంగళహారతి, తదుపరి తీర్థ ప్రసాద వితరణ అనంతరం చాకలి వెంకటప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గురువులు శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి,శ్రీ పంచమసిద్ధి లింగస్వామి, శ్రీ స్వామి శాంతనంద్ పురోహిత్‌లు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ప్రతి ఒక్కరు దేవాలయాలకు వెళ్లి దర్శనం చేసుకోవాలని అన్నారు.దేవుని దర్శనం చేసుకోవడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. బిజ్వార్‌లో అందరూ కలిసికట్టుగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క గర్భగుడి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన, ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టాపన చేసుకోవడం పూర్వజన సుకృతం అన్నారు. బిజ్వార్ గ్రామస్తులను ఆదర్శం తీసుకొని జిల్లాలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను పునర్నిర్మాణం చేసుకోవడం వల్ల ఆయా గ్రామాలకు అన్ని రంగాలలో అభివృద్ధి కలుగుతుందని తెలిపారు. ప్రతి దేవాలయంలో ధూపదీప నైవేద్యాలు కొనసాగించాలని, వారంలో ఏదో ఒక రోజు అందరూ కలిసికట్టుగా సామూహిక భజనలు చేయాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాలకు గ్రామ ఆడపడుచులు అందరూ రావడం వల్ల ప్రతి కుటుంబంలో సంతోషాలు, ఆనందాలు వెల్లువిరిసాయి. గ్రామస్తులందరూ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ప్రాంగణంలో ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన జరుగుతున్నప్పుడు ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ అనే నినాదాలతో మార్మోగింది. మూడు రోజుల పాటు గ్రామంలోని భక్తులంతా వేద మంత్రాలతో, భక్తి పారవశంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ పూజారులు నాగరాజు చారి, ప్రకాష్ చారి, వేణుగోపాల్ చారి, బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, గ్రామ సర్పంచ్ కొల్లంపల్లి ఆంజనేయులు, చాకలి వెంకటప్ప, దొరోళ్ళ కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, రాజప్ప, పోలీస్ హన్మీ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బుగ్గ మొల కిష్టప్ప, రాఘవేంద్ర,గుంతలి కురుమప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లో పూడికతీతలతో నీటి నిల్వలు పెరుగుతాయి

**- మండల ఏఈ శ్రీకాంత్**



**వెల్దుర్తి మే 9 (జనంసాక్షి) :** దేశానికి రైతు వెన్నుముకన్న మాదిరిగా గ్రామాలకు చెరువులే జీవనాధారంఅని మండల ఇరిగేషన్ శ్రీకాంత్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ధర్మారం గ్రామ కొత్త చెరువు వద్దరైతులకు సాగునీటి పై అవగాహన కల్పించారు. అనంతరంఏఈ ఏపీవో రాజు మాట్లాడుతూ, కూడుక పోయిన చెరువుల్లో మట్టి పూడిక తీతలు చేపట్టి మట్టిని పొలాల్లో వేసుకుంటే పంట దిగుబడి పెరుగుతుందని చెప్పారు ముఖ్యంగా చెరువుల పై భాగంలో నీరు చెరువులోకి వచ్చేందుకు ఉన్న అడ్డంకులను తొలగించుకుంటే త్వరగా చెరువులు నిండుతాయి అన్నారు. సాగునీటి వినియోగంపై రైతులకు క్షేత్రస్థాయిలోఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు యాదమ్మ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి రైతులు నరసింహారెడ్డి అంజరెడ్డి విట్టల్ గౌడ్ సిద్దయ్య సత్యనారాయణ గౌడ్ వెంకట్ గౌడ్ నరసింహారెడ్డి లుపాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు సెంటర్లను సందర్శించిన పిఎసిఎస్ చైర్మన్ మైపాల్ రెడ్డి



**నంగునూరు మే 9 (జనంసాక్షి) :** ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాను సారం శనివారం రోజు పిఎసిఎస్ పాలమాకుల అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి మొగ్దుంపూర్, నాగరాజుపల్లి, ఖానాపూర్ మరియు నర్మెట్ట గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ లారీల కొరత ఉన్నందున ఎమ్మార్వో, ఆర్.ఐ, ఎస్.ఐ ఆధ్వర్యంలో రాంపూర్ క్రాస్ వద్ద లారీలను ఆపి ఎక్కడ లారీల అవసరం ఉన్నాయో అక్కడికి పంపాలని చెప్పారు. ఈ నాలుగు రోజులు ఎక్కువ ధాన్యం ఉంటుంది, కావున కీలకంగా పనిచేయాలని హమాలీలను, సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. వర్షాలు వచ్చే సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొగ్దుంపూర్ సర్పంచ్ పాకాల శ్రీను, నాగరాజుపల్లి సర్పంచ్ ముకెర లింగం, ఖానాపూర్ సర్పంచ్ బాల్ద మల్లేశం, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

భార్య పదవితో భర్త పెత్తనం .....

## అంసాన్‌పల్లి గ్రామంలో జరుగుచున్న వ్యవహారం

**కొల్చారం, మే 9,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని అం సాన్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచిగా కన్నెబోయిన గీత రమేష్ సర్పంచిగా గెలుపొం దారు. భార్యను ఇంటివరకే పరిమితం చేశారు. గ్రామము లో భార్య పదవితో భర్త రమే



ష్ పెత్తనం చెలాయిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. కొల్చారం మండల కేంద్రంలో జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్ర మంలో భార్య పదవితో భర్త రమేష్ పెత్తనంతో కార్యక్రమంలో పాల్గొ న్నారు. శనివారం పిఏసిఎస్ అంసాన్‌పల్లి నూతన కార్యవర్గం కార్యక్ర మంలో కూడా భార్య పదవితో భర్త పెత్తనం చెలాయిస్తున్నారని గ్రామ స్తులు అంటున్నారు.

# హైవే లెక్కుతున్న ప్రైవేటు స్కూల్ బస్సులు

- **పిల్లలు చేర వేయవలసిన బస్సులు పెళ్లిళ్ల వైపు వెళుతున్నాయి**
- **జిల్లాలో నలుమూలల నుండి మహానగరాలకు వెళుతున్న స్కూల్ బస్సులు**
- **అడ్డు అదుపు లేకుండా తిప్పుతున్న ప్రవేటు స్కూలు యజమానులు**
- **ప్రైవేటు బస్సులను అద్దెకిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**
- **గద్వాల ఆర్టీవో వెంకటేశ్వర్లు**





**గద్వాల నడిగడ్డ,మే 9 (జనంసాక్షి);** ప్రవేట్ స్కూల్ బస్సు యజమానులు బరి తెగించి పెళ్లిళ్లు, పేరంటాలకు, వాణిజ్య పనులకు అద్దెలకు ఇవ్వడంతో నేషనల్ హైవే 44 పై శనివారం జనంసాక్షి కంటపడింది. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రవేట్ స్కూల్ యజమానులు పెళ్లిళ్లు, పేరంటాలకు, వాణిజ్య పనులకు తమ స్కూల్ బస్సులను అద్దెకు ఇవ్వడం వల్ల, హైవేలపై నడుపుతున్న ఎవరు పట్టించు కోలేదనే దాఖలు లేవని విమర్శలు ఉన్నాయి. జిల్లాలో ఏ మూలనో చూసినా పెళ్లి అయ్యిందంటే చాలు ప్రైవేటు స్కూల్ బస్సులు దర్శనమిస్తున్నాయి. ప్రవేట్ స్కూల్ బస్సులు స్కూల్ పిల్లలను మాత్రమే చేరవేయాలని నిబంధన ఉన్న, జిల్లాలో ఏదేక్షంగా బస్సులను ప్రవేట్ స్కూల్ యజమానులు అద్దెలకించి కొత్త సంపాదనను సృష్టించుకున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. స్కూల్ పిల్లల అడ్మిషన్లతో పాటు, అధిక ఫీజులు, స్కూల్ బస్సు ఫీజులు వసూలు చేస్తున్న జిల్లా ఉన్నత స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరించడం వల్ల ఈ వ్యవహారం నడుస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లాలో ప్రైవేటు స్కూల్ యజమానులు ఏమి చేసినా చెల్లుతుంది అనే ధీమాతో తమ బస్సులను వేసవి సెలవులలో సంపాదన మార్గాన్ని ఎంచుకున్న అధికారులు ఎవరు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు స్కూల్ యజమానులు బస్సులను స్కూల్ పిల్లలను చేరవేయాలి తప్ప పెళ్లిళ్లకు, పేరంటాలకు, వాణిజ్య అవసరాలు అద్దెకిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నిషేధించిన కూడా జోగులాంబ గద్వాల జిల్లాలో ఇలాంటివి ఏమి చెల్లవని రుజువు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ వ్యవహారం అంతా జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు తెలిసిన తెలియనట్లు వ్యవహ రిస్తున్నట్లు తెలుస్తుంది.స్కూల్ పిల్లలను చేరవేయాలని జిల్లా ఆర్టీవో అధికారుల దగ్గర పర్మిషన్ తీసుకున్న, పెళ్లిళ్లకు, పేరంటాలకు, వాణిజ్య అవసరాలకు ప్రైవేటు స్కూల్ యజమానులు, నిబంధన తుంగలో తొక్కి ,నిబంధనలను పాటించకుండా లాభాపేక్షతోనే ఈ వ్యవహారం నడుపుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ప్రైవేటు స్కూల బస్సులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**ఆర్టీవో వెంకటేశ్వరరావు వివరణ...**

జోగులాంబ గద్వాల జిల్లాలో పరిధిలోని ప్రైవేట్ స్కూల్ యజమానులు పెళ్లిళ్లు, పేరంటాలు, ఇతర వాణిజ్య పనులకు స్కూల్ బస్సులను అడుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని వారు ఎంతటి వారైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు స్కూల్ బస్సులను నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని శనివారము జనం సాక్షితో అన్నారు.

# ధాన్యం రవాణా టెండర్లలో భారీ స్కాం... అధికారుల వాటా ఎంత?

**- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**పెబ్బేరు మే 9 (జనంసాక్షి) :** ధాన్యం రవాణా టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని, వెంటనే దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభమై 15 రోజులైనా ధాన్యం కొనడం లేదని రైతులు రోడ్డెక్కుతుంటే.. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి గింజ కొంటాం అని చెబుతుంటే... ప్రతి పక్షం ధాన్యం కొనుగోలు చేయడం లేదని అంటోందన్నారు. వీటన్నింటి మధ్యన ధాన్యం రవాణా చేసే వాహనాల టెండర్లలో భారీ స్కాం జరిగినా ఎవరూ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏటా ధాన్యం రవాణా చేయడానికి వాహనాలకు టెండర్లు నిర్వహించిన మాదిరిగానే ఈసారి కూడా జిల్లా వ్యాప్తంగా 9 సెక్టార్లు ఏర్పాటు చేసి. టెండర్లు నిర్వహించి ఒక్కో సెక్టారులో 14 – 16 టైర్లు గల 40 లారీలను అంటే మొత్తం 360 లారీలను ఎంపిక చేశారు. ఇదంతా అధికారులను నమ్మించడానికి కాంట్రాక్టర్లు పేపర్లలో మాత్రమే చూపించి అక్రమంగా టెండర్లు దక్కించుకున్నారని ఆరోపించారు. కాని ఫీల్డులో వారు చూపించిన ఒక్క లారీ కూడా తిరగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా చెప్పవచ్చన్నారు. వాటికి జీపీఎస్ సిస్టం అమర్చి మార్కెట్లో తిప్పాలి.. కాని టెండర్లలో చూపించిన వాహనాలు లేకపోవడంతో నేడు ఎక్కడి ధాన్యం అక్కడే నిలిచిపోయింది. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ఎక్కడి ధాన్యం అక్కడ నిలిచిపోయిందన్నారు. అధికారులు దీనిపైన ఎందుకు ఎంక్వయిరీ చేస్తలేరని, ఈ విషయమై లారీ అసోసియేషన్ వారిని పలకరిస్తే గత ఏడాది బిల్లులే ఇంతవరకు ఇవ్వలేదు..ఆ కంట్రాక్టర్లు ఎవరో తమ బిల్లులు ఎప్పుడు వస్తాయో కూడా తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కలెక్టరు వెంటనే లారీ కాంట్రాక్టర్లను, సివిల్ సప్లయ్, ఆర్టీఏ మరియు సంబంధిత అధికారు లతో మాట్లాడి టెండర్లలో ఏవైతే వాహనాలు చూపించారో ఆ వాహనాలు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు రమేష్, యశ్వంత్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై ధాన్యం నిల్వలు చేస్తే కఠిన చర్యలు

**- రైతులు ధాన్యం పంట పొలాల్లోనే ఆరబెట్టుకోవాలి : సీఐ అనిల్ కుమార్**



**చౌటకూర్, మే 09 (జనంసాక్షి):** జాతీయ రహదారిపై వరి ధాన్యాలు ఆరబోసిన రైతులపై చర్యలు తీసుకుంటామని శనివారం సీఐ కఠిన ఎచ్చరికలు జరిచేసారు. స్కూటీపై పడి గాయపడిన వ్యక్తి సంఘటనతో జోగిపేట సీఐ అనిల్ కుమార్ వెంటనే యాక్షన్ తీసుకుని ట్రాక్టర్ డోజర్‌లతో ధాన్యం కుప్పలను తొలగించారు. రైతులకు హెచ్చరిక జారీ చేశారు. చౌటకూర్ మండల కేంద్రంలోని అపోలో నాందేడ్ 161 జాతీయ రహదారిపై రైతులు వరి ధాన్యాలు ఆస్తమాను ఆర బోయగా. ఈ రహదారి మీదుగా సంగారెడ్డి నుంచి జోగిపేట వెళ్తున్న ఒక వ్యక్తి స్కూటీపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. ధాన్యం కుప్పల వల్ల రోడ్డు పై అకస్మాత్తు ప్రమాదానికి దారితీసింది. దీని సమాచారం తెలుసుకున్న జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ అనిల్ కుమార్ వెంటనే స్థలానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, ట్రాక్టర్‌లు, డోజర్‌ల సహాయంతో రహదారి మధ్యలో ఆరబెట్టిన ధాన్యం కుప్పలను సైడ్‌కు తొలగించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించారు.

**రైతులకు సీఐ కఠిన సలహా:**

ఈ సందర్భంగా సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ, “రహదారులపై పంటలు ఆరబోసే రైతులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పండించిన ధాన్యం రైతులు పంట పొలాల్లోనే ఆరబెట్టుకోవాలి. రహదారులపై ఆరబెట్టినట్లయితే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు తప్పదు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు. రైతులతో మాట్లాడి, భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు నిరంతరం చేయవద్దని సలహా ఇచ్చారు జిల్లా పోలీసు శాఖ రహదారి భద్రతకు, ప్రయాణికుల సురక్షితానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో చౌటకూర్ తహసీల్దార్ కిష్టయ్య, సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో పేదల సొంత ఇంటి కల సాకారమైంది

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో మే9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సొంత ఇంటి కల సహకారం అవుతుందని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య గారి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన కురుమయ్య గత ఎన్నో ఏళ్లుగా రేకుల ఇళ్లల్లో, మట్టి మిద్దెల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు 5 లక్షల విలువగల ఇందిరమ్మ పిల్లతో తమ సొంత ఇంటి కల నెరవేరిందని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటిని నిర్మించుకోవాలని కల్లుగన్న నిరుపేద కుటుంబాలు ఆ కళా సహకారం కాకపోవడంతో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ద్వారా ప్రతి ఒక్క నిరుపేద సొంత ఇంటి



కల నెరవేరిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు మాజీ సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా డంపింగ్ యార్డ్‌లో చెత్తను తొలగించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆగారం ప్రకాష్

**ఖిల్లా ఘనపురం 9, మే, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ఘనపురం నుండి వెంకటంపల్లి వెళ్ళే ప్రధాన రహదారికి రోడ్డుకు అనుకోని ఉన్న డంపింగ్ యార్డులో చెత్త అధికం అవ్వడంతో ఇటు బాటసారులకు రోడ్డు మార్గం ద్వారా వెళ్ళే వాహన దారులకు చెత్త ద్వారా వచ్చే దుర్వాసన వల్ల చాలా ఇబ్బంది పడుతున్నా రని భావించిన ఆగారం ప్రకాష్ శుక్రవారం జే. సి. బి. ట్రాక్టర్ డోజర్ ద్వారా చదును చేసి చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు, అనంతరం నాయకులు ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం అని ఈ డంపింగ్ యార్డు చెత్తతో పూర్తిగా నిండుకుండల మారింది అని ప్రక్కనే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఉన్నాయి విద్యార్థులకు కూడా ఈ డంపింగ్ యార్డు



వల్ల దోమల బెడతా ఎక్కువయ్యాయి అని తెలిసింది కావున డంపింగ్ యార్డు చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టామని వచ్చే వాన కాలం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు కానీ అటు బాటసారి ఎలాంటి ఇబ్బంది కలగ కుండా ఈ డంపింగ్ యార్డ్ యొక్క చెత్తను తొలగించే పనిని చేపట్టామని ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆగారం ప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పెరేడ్ గ్రౌండ్ లో జరిగే జనాగ్రహ సభను విజయవంతం చేద్దాం



**వెల్దుర్తి మే 9 (జనంసాక్షి) :** లోక్సభ ఎన్నికల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా తెలంగాణ రాష్ట్రానికి రానున్న సందర్భంగా పెరెడ గ్రౌండ్ లో జరిగే జనాగ్రహ సభను విజయవంతం చేయాలని వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్ అన్నారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్ సభకు జన సమీకరణ చేయాలని బిజెపి శ్రేయులక ఆయన దిశ నిర్దేశాలు చెప్పాడు ముఖ్యంగా తెలంగాణలో సుమారు 8000 కోట్ల అభివృద్ధి పనులకు పీఎం నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపనను చేయనున్నారు అలాగే ఓవైపు అభివృద్ధి మరోవైపు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా బిజెపి సభను నిర్వహిస్తున్నారని ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లు, కాంగ్రెస్ విభజన రాజకీయాలను ఎండగట్టేందుకు బిజెపి శ్రేణులు పనిచేయాలని ఆయన క్యాడర్కు సూచించారు, రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని దీనికి బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు గట్టిగా పని చేయాలని రేపు జరగబోయే సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో జనాలు పాల్గొనాలని ఆయన తెలిపారు

## పదవి బాధ్యతలు చేపట్టిన అంసాన్ పల్లి పిఎసిఎస్ పాలకవర్గం

**- చైర్మన్ మన్నె రాములు, వైస్ చైర్మన్ గంగాపురం నర్సా గౌడ్**

**కొల్చారం, మే 9,(జనంసాక్షి):** కోర్టు ఉత్తర్వులతో అంసాన్‌పల్లి పిఎసిఎస్ మళ్లీ కొలువు దీరింది. చైర్మన్‌గా మన్నేరాములు, వైస్ చైర్మన్‌గా గంగాపురం నర్సాగౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ



సందర్భంగా మిత్ర బృందం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డమీద సత్యనారాయణ, కన్నా బోయిన, రమేష్ దోమకొండ, సంజీవులు, బండ భూమయ్య, గంగాపురం జనార్దన్ గౌడ్, గొల్లపల్లి రుక్మమ్మ, లంబాడి దేవ్ సింగ్, నీరుడి వెంకమ్మ, లంబాడి అంబోర్య సొసైటీ సీఈఓ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సింగారంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**- మొదటి మ్యాచ్‌లో కురుమ కింగ్స్ విజయం**



**నారాయణపేట మే9 (జనంసాక్షి) :** నారాయణపేట మండలం సింగారం గ్రామంలో శనివారం ఉదయం క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ లక్ష్మప్ప, మాజీ ఉప సర్పంచ్ లు బాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి హాజరై లీగ్ మ్యాచ్ లను లాంఛనంగా ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ యువకులు క్రీడల వైపు అడుగులు వేయాలని, ఆటలు శరీర దృఢత్వానికి, మానసిక ఆనందానికి దోహదపడుతాయని అన్నారు. ఈరోజు జరిగిన మొదటి మ్యాచ్‌లో ఓజీ బ్రదర్స్ పై 13 పరుగుల తేడాతో కురుమ కింగ్స్ జట్టు విజయం సాధించింది. దీంతో కురుమ కింగ్స్ జట్టు ఆనందంతో చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, మధుగౌడ్ వెంకట్రాములు, కుమార్, ఆయా జట్ల కెప్టెన్లు, ప్లేయర్స్, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయండి





**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** సికింద్రాబాద్‌లో ఆదివారం జరిగే ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ మూడవ సారి ప్రధాని అయ్యాక తెలంగాణ వస్తున్నారని అన్నారు. ప్రతి పక్షాలకు అవకాశం ఇవ్వకుండా 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గతంలో తెలంగాణ అభివృద్ధికి 13లక్షల కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. దేశం కోసం మోడీ... మోడీ కోసం మనం నినాదమే లక్ష్యంగా ముందుకు వెలుద్దామని సూచించారు. సిద్దిపేట జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాసంగారి వెంకట్, ఏర్వ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాదేపల్లి పిఎసిఎస్ కార్యదర్శిపై వేటు

**జడ్చర్ల, మే 9 (జనంసాక్షి):** జడ్చర్ల మార్కెట్‌లో రబీ 2025–26 మొక్కజొన్న సేకరణలో నిర్లక్ష్యం వహించినందుకు బాదేపల్లి పిఎసిఎస్ కార్యదర్శి యాదగిరిని విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ శని వారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్‌లో రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన సంయుక్త రిజిస్ట్రార్ డి. కృష్ణ, మెమో నంబర్.1259/2025–సి1 ద్వారా ఈ ఆదేశాలను తక్షణమే అమలులోకి తెచ్చారు. యాదగిరి స్థానంలో భూత్‌పూర్ పిఎసిఎస్ స్టాఫ్ అసిస్టెంట్ ఆర్. వెంకటేష్‌ను జడ్చర్ల మార్కెట్ మొక్కజొన్న సేకరణకు కొత్త ఇన్‌చార్జ్‌గా నియమించారు.

## విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- మండల విద్యాధికారి అబ్దుల్ రహీం**



**ఉర్కొండ మే,09, (జనంసాక్షి);** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 తేదీ నుండి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఉర్కొండ మండలం విద్యాధికారి అబ్దుల్ రహీం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11వ తేదీ నుండి 17 తేది వరకు ప్రతిరోజు నిర్దిష్ట ప్రణాళికలో విద్యావారోత్సవాలు నిర్వహించబడుతాయనీ, కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, విద్యావంతులు, పూర్వవిద్యారులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, విద్యారులు, యువజన సంఘాల నాయకులు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి అబ్దుల్ రహీం తెలిపారు.

## ఖిల్లాలో ఘనంగా శేషాగుట్ట గంధం వేడుకలు



**ఖిల్లా ఘనపురం,9, మే, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక శేష గుట్ట గంధం వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి స్థానిక మునీర్ ఇంటి నుండి వారి కుమారులు ఫయాజ్, ఇజాజ్‌లు గంధంకు ప్రత్యేక పూజలు చేసి గంధం పీఠాన్ని మహమ్మద్ మొయిజ్ కు అందించి గ్రామాలలో ప్రధాన వీధుల వెంట తిరుగుతూ వెళ్లారు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గంధం పాదాలకు నీళ్లు పోసి భక్తిని చాటుకున్నారు. అనంతరం శేషప్ గుట్ట వరకు గంధాన్ని మోసుకుంటూ వెళ్లారు ఈ వేడుకలలో గ్రామస్తులు మహిళలు మత పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయాలి



**అమీన్పూర్, మే 9 (జనంసాక్షి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీరంగూడ డివిజన్ భాజపా అధ్యక్షుడు ఈర్ల రాజు కోరారు. ఆదివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు హాజరు కావాలని కోరుతూ శనివారం బీరంగూడ డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. విద్యావంతులు,మేధావులు, యువత ప్రధాని సభకు హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

## శ్రీ చౌడలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, మే 9 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ చౌడలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ మహోత్సవంలో గ్రామ యాదవ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, నాయకులు, గ్రామ ప్రజలు మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషా లతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్య క్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. జై చౌడలమ్మా నినాదాలతో విఠలాపూర్ గ్రామం మారుమోగగా, భక్తులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## తన తండ్రి స్మారకార్థం మండల ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు

**- ప్రముఖ వైద్యుడు శ్రీనివాస్**



**వెల్దుర్తి మే 9 (జనంసాక్షి) :** ప్రజల కోసమే తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వెల్దుర్తి వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ వైద్యులు శ్రీనివాస్ తెలిపారు శనివారం తన ఆసుపత్రి ముందు ప్రజలకు వేసవి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ ఆదర్శ్ ఉప సర్పంచ్ శ్రావణులు ప్రారంభించారు అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలు తన తండ్రి కీర్తిశేషులు వైద్యులు నరసింహులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎన్నో రకాల వైద్య సేవలు అందించాలని ఆయన సేవలను గుర్తించేందుకు నర్సింలు ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను చేయునట్లు తెలిపారు అందులో మొదటిగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశానని నిరంతరంగా ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. తాను తనభార్య నగరంలో వైద్య వృత్తిలో ఉన్నందున వెల్దుర్తిలో తన నాన్న నడిపిన నర్సింగ్ హోమ్ ను తిరిగి పునః ప్రారంభించి నిరుపేదలకు ఉచిత వైద్యం ఉచిత వైద్యం అందిస్తానని అన్నారు కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ వ్యాపారవేత్త రవీందర్ ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం.. రైతుల చొప్పదొడ్లు దగ్ధం



**అయిజ మే 9 (జనంసాక్షి) :** అయిజ మున్సిపాలిటీలో 10వ వార్డు దుర్గనగర్‌లో దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న చొప్పదొడ్లలో ఉన్న గడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు పది గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఇంకా మంటలు రగులుతూనే ఉన్నాయి. సమాచారాన్ని అందుకున్న మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాస్టర్ షేక్షావలి ఆచారి, మద్దిలేటి, చిన్ని కృష్ణ, అక్కడికి చేరుకొని ఫైర్ ఇంజన్ కి సమాచారం ఇచ్చి మరియు మున్సిపాలిటీ నీళ్ల ట్యాంకర్లను ఏర్పాటు చేయించి వీలైనంత త్వరగా ప్రమాదాన్ని అరికట్టాలని సూచించారు. ఈ ప్రమాదం స్థలానికి ఫిరోజ్, సాంబశివుడు, మాల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురువ వీరేష్ చేరుకున్నారు.

## మత్స్య పరిశ్రమిక సహకార సంఘాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు : డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**పెద్ద శంకరంపేట మే 9 (జనంసాక్షి) :** శంకరంపేట్ మండలంలోని చిలపల్లి గ్రామంలో నూతన మత్స్య పరిశ్రమిక సహకార సంఘాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు స్వయం సమృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. చిలపల్లి గ్రామంలో ఎక్కువగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉన్నందున ఇక్కడ ఉపాధి చేసే యువకులు ఎక్కువ మంది ఉన్నారని గ్రామపెద్దలు ప్రజలు మత్స్య సాహకారం ఏర్పాటు చేయాలని నన్ను అడగగా దాని కోసం ప్రత్యేక దృష్టి సారించి మత్స్య సాహకారం ఈ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని మత్స్య



సాహకారం ద్వారా అనేకమంది యువకులకు ఉపాధి లభిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ సహకార సంఘం ద్వారా మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలు సులభంగా అందడంతో పాటు, చేపల పెంపకం, మార్కెటింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలలో మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వర్గ ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, మత్స్యకార కుటుంబాల సంక్షేమం కోసం అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చిలపల్లి గ్రామ ప్రజలు సంఘాన్ని సమర్థవంతంగా నిర్వహించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ ప్రభుదాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్ నాయకులు నారా గౌడ్, రాజేందర్ గౌడ్ రాజేందర్ గౌడ్ ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెరమండ్ల గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు, కాలేజీ ఫీజు డిస్కౌంట్.. మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ



**చౌటకూర్, మే 09(జనంసాక్షి):** చౌటకూరు మండలం పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన మన్నె నర్సింగరావుకు కాలు సర్జరీ అవసరమై, కృత్రిమ కాలు అందించాలని స్థానిక నాయకులు మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వేడుకోలు చేశారు. దీనిపై మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి, కృత్రిమ కాలు అందించే పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే, నర్సింగరావు చిన్న కుమారుడి కాలేజీ ఫీజుల్లో డిస్కౌంట్ లభించేలా అవసర చర్యలు తీసుకుంటానని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన దామోదర్ రాజనర్సింహ, గ్రామీణ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడమే తమ మొదటి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటకూరు మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, శివంపేట గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ గౌడ్, మైనార్టీ నాయకుడు ఎండీ జావీద్, శివప్రసాద్, చాకలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారు

**- ప్రధాని సభను విజయవంతం చేద్దాం**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాసు రాధా మల్లేష్ గౌడ్**

**మెదక్, మే 9 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంటోందని మెదక్ జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. సుమారు 800 కోట్లతో శంకుస్థాపనలు కాషాయ జెండా దేశమంతా రెపరెపలాడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజలు బీజేపీ పార్టీకి విశ్వాసంవుందాని తెలిపారు. శనివారం రోజున మెదక్ పట్టణ ములోని బీజేపీ కార్యాలయం లొ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నికి ప్రియతమా నాయకులు భారతదేశ ప్రధాని నరేంద్ర మోది అభివృద్ధి పనులుకు శ్రీకారం చుట్టుతున్నారని బహిరంగ సభలో ప్రజలకు సందేశం ఇస్తురాని తెలిపారు. మెదక్ జిల్లా నుండి 100 బస్సులు కార్లు వాహనాలతో సభకు వెళుతున్నామని వెల్లడించారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని పార్టీ శ్రేణులు, మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ మీడియా సమావేశంలొ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాష్ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు గడ్డం కాశినాద్ నల్లాల విజయ్ కుమార్ మనోజ్ హరీష్ పలువురు పాల్గొన్నారు.

## ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ముందు చిన్నపిల్లలమే


**- మాతృదినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు**

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 9(జనంసాక్షి):** ఎంత పెద్ద స్థాయికి వెళ్లినా అమ్మ ప్రేమ ముందు మాత్రం మనం చిన్నపిల్లలమే.. అమ్మ పలికే ఒక్క మాట జీవితానికి ధైర్యం ఇస్తుంది" అంటూ మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాతృదినోత్సవం ఒక ప్రకటనలో మాట్లాడారు. చిన్నప్పటి నుంచి తనను, తమ్ముడు, చెల్లిని తల్లి ఎంతో ప్రేమగా పెంచిందని గుర్తు చేసుకున్నారు. మా భవిష్యత్తు బాగుండాలని అమ్మ ఎన్నో కష్టాలు పడిందని, మేము బాగా చదువుకోవాలని రాత్రిళ్లు నిద్రపోకుండా మా దగ్గరే కూర్చుని చదువు చెప్పేదని, అనారోగ్యంగా ఉంటే రాత్రంతా మేల్కొని చూసుకునేదని, మా సంతోషమే తన ఆనందంగా భావించేది" అని పేర్కొన్నారు. తన తమ్ముడు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడినా, తల్లి ప్రేమ మాత్రం ఎప్పటిలాగే అందరిపైనా ఒకేలా ఉంటుందని తెలిపారు. "ఇప్పటికీ ఫోన్ చేసి 'భోజనం చేశావా.. ఆరోగ్యం జాగ్రత్త' అని అడిగేది అమ్మే. ఎంత బిజీగా ఉన్నా అమ్మతో మాట్లాడితే మనసుకు ప్రశాంతత వస్తుంది" అని అన్నారు. పోలీస్ విధుల్లో ఎన్నో ఒత్తిడులు, సవాళ్లు ఎదురైనా తల్లి ధైర్యం చెప్పే మాటలు తనకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు. "జీవితంలో ఎన్నో విజయాలు సాధించినా అమ్మ చేతితో పెట్టిన ముద్దలో ఉండే ఆనందం వేరు. తల్లి ఆశీస్సులు ఉంటే ఏ కష్టం అయినా దాటేయొచ్చు" అని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రతి తల్లి సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**పాపన్నపేట, మే 9 (జనంసాక్షి) :** అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో రాత్రి వేళ మంజీరా నది నుంచి ఇసుక రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం రావడంతో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బందితో కలిసి వెళ్లి ట్రాక్టర్లను పట్టుకుని ఠాణాకు తరలించి,వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.